ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.10.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు నుంచి మూడు రోజులపాటు హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తారు.

2. విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు 'ఫ్లీట్ సపోర్ట్ షిప్-1' నౌకను ప్రారంభిస్తారు.

3. తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు అసెంబ్లీ స్థానాలకు, అస్సాంలోని ఒక లోక్‌సభ స్థానానికి ఈరోజు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

4. కేరళ, మాహె, కర్ణాటక తమిళనాడులో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

---------------------------

**REV PREZ - HIMACHAL PRADESH VISIT**

రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఈరోజు నుంచి మూడు రోజులపాటు హిమాచల్ ప్రదేశ్‌లో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా మొదటి రోజు, రాష్ట్రపతి AIIMS బిలాస్‌పూర్ మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై, పట్టభద్రులైన డాక్టర్లకు డిగ్రీలను ప్రదానం చేస్తారు. రెండవ రోజు మనాలిలోని ప్రసిద్ధ హిడింబి ఆలయాన్ని, అటల్ టన్నెల్ రోహ్తాంగ్‌ను సందర్శిస్తారు.రాష్ట్రపతి పర్యటన దృష్ట్యా బిలాస్‌పూర్, కుల్లు జిల్లాల్లో విస్తృత భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈనెల 8 న రాష్ట్రపతి ఢిల్లీకి తిరుగు ప్రయాణమవుతారు.

**NSD**

----------------------------

**RAJNATH - VIZAG**

విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు 'ఫ్లీట్ సపోర్ట్ షిప్-1' నౌకను ప్రారంభిస్తారు. అలాగే '-FSS-5' నౌక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనితో పాటు షిప్‌యార్డ్‌లో ఆధునీకరించిన స్లిప్‌వే-4.... 300 టన్నుల సామర్థ్యం గల 'గొలియత్ క్రేన్'ను రక్షణ మంత్రి ప్రారంభిస్తారు. భారత నౌకాదళం కోసం నిర్మిస్తున్న ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లలో మొదటిదైన ఎఫ్ఎస్ఎస్-1, స్టీల్ కటింగ్ ప్రారంభించిన కేవలం 18 నెలల్లోనే బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తోంది. 43 వేల 500 టన్నుల బరువు కలిగిన ఈ నౌకలు... సముద్రంలో ఉండే యుద్ధ నౌకలకు అవసరమైన సరుకులు, ఇంధనాన్ని సమకూర్చడం ద్వారా భారత సముద్ర సరిహద్దు పరిధిలో నౌకాదళ సామర్థ్యాన్ని మరింత పెంచుతాయి.

**NSD**

----------------------------

**SCINDIA-KAUTILYA CONCLAVE**

కృత్రిమ మేధస్సు - పని చేసే విధానాలు, లావాదేవీలు, నిర్ణయాలు తీసుకునే తీరును మార్చివేసిందని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ సదస్సులో మాట్లాడుతూ మంత్రి.... ఏఐ పరివర్తనలో భవిష్యత్ లో వ్యవస్థలను రూపొందించడానికి మన దేశానికి గొప్ప అవకాశం ఉందని అన్నారు. నేడు టెలికాం కనెక్టివిటీ నెట్‌వర్క్ ఒక డిజిటల్ హైవేగా మారిందని, డేటా అనేది AI ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారిందని, ఈ అంశాలన్నీ కలిసి కనెక్టివిటీ, కంప్యూట్, ట్రస్ట్ అనే కొత్త డిజిటల్ త్రయాన్ని ఏర్పరుస్తున్నాయని సింధియా చెప్పారు.

**NSD**

----------------------------

**JAISHANKAR-GHANA**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ ఘనా విదేశాంగ మంత్రి సమ్యూఎల్ ఆహ్వానం మేరకు ఈరోజు, రేపు ఘనాలో పర్యటిస్తారు. ఈ పర్యటన సందర్భంగా, అధ్యక్షుడు జాన్ మహామాతో - ఫార్మాస్యూటికల్ అభివృద్ధిలో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, యాంత్రీకరణ, వ్యవసాయ సహకారాన్ని మరింతగా పెంచడం, ఘనా పారిశ్రామికీకరణ, ఉద్యోగ కల్పన ఎజెండాకు మద్దతు ఇవ్వడం, అలాగే స్కాలర్‌షిప్‌లు, ఐటీ భాగస్వామ్యాలను విస్తరించడంపై చర్చలు జరుపుతారు.

**NSD**

----------------------------

**ANNUPRIYA-INDIA CHEM 2026**

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనే భారత లక్ష్య సాధనకు రసాయనాలు, పెట్రోకెమికల్స్ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. న్యూఢిల్లీలో 'ఇండియా కెమ్' 14వ ఎడిషన్‌ను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల్లో అంతరాయాలు ఏర్పడుతున్న తరుణంలో, ఈ రంగంలో స్వయంసమృద్ధి సాధించాల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. దేశీయ సామర్థ్యాలను పెంపొందించుకుంటూ ప్రపంచానికి విశ్వసనీయ భాగస్వామిగా నిలిచే శక్తి భారత్‌కు ఉందన్నారు. రసాయన పరిశ్రమల ఆవిష్కరణలు, పెట్టుబడులు, విస్తరణకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు.

**NSD**

----------------------------

**BYPOLLS**

తమిళనాడు, పుదుచ్చేరి, పశ్చిమ బెంగాల్‌లోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు, అస్సాంలోని ఒక లోక్‌సభ స్థానానికి ఈరోజు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. తమిళనాడులోని మధురాంతకం, ధరాపురం, పుదుచ్చేరిలోని తట్టాంచవాడి, పశ్చిమ

బెంగాల్‌లోని రెజినగర్, నందిగ్రామ్ అసెంబ్లీ స్థానాలకు, అస్సాంలోని నాగావ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఓట్ల లెక్కింపు శుక్రవారం చేపడతారు.

**NSD**

----------------------------

**REV. SC-ECI**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహణలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఇతర ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్ఐఆర్‌కు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ప్రతివాదుల స్పందనను మొదట కోరతామని, చట్టబద్ధమైన నిబంధనలేవైనా ఉల్లంఘించబడ్డాయా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. కేవలం పత్రికా కథనాల ఆధారంగా ఏకపక్షంగా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిర్ణయాలు ఐక్యత లేదా మెజారిటీ లేకుండా తీసుకున్నారని రికార్డులు నిరూపిస్తే, ఆ నిర్ణయాలను పునఃపరిశీలించే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది.

**NSD**

----------------------------

**VICE PREZ - SANSKRIT UNIVERSITY**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు న్యూఢిల్లీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ సంస్కృత విశ్వవిద్యాలయ రెండో స్నాతకోత్సవంలో ప్రసంగిస్తారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మురళీమనోహర్ పాఠక్ మీడియాతో మాట్లాడుతూ... ఈ స్నాతకోత్సవంలో 13 వందల మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని, అత్యుత్తమ విద్యా ప్రతిభ కనబరిచిన

ముగ్గురు ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపరాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ పతక బహుమతులను అందజేస్తారని తెలిపారు. ఈ వేడుకలో 240 మంది విద్యార్థులకు పీహెచ్‌డీ పట్టాలు ప్రదానం చేయనుండగా, 2024, 2025, 2026 విద్యా సంవత్సరాలకు చెందిన 60 మంది విద్యార్థులు బంగారు పతకాలను అందుకుంటారని ఆయన తెలిపారు.

**NSD**

----------------------------

**EVE- IMD**

కేరళ, మాహె, కర్ణాటక తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న రెండు, మూడు రోజుల్లో జమ్మూ కశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, చండీగఢ్, హర్యానా, దిల్లీ, ఉత్తరాఖండ్ లక్షద్వీప్‌లలో ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, బిహార్, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే ఉంటాయని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, ఉత్తరప్రదేశ్, విదర్భలలో రానున్న రెండు మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా తెలిపింది.

**NSD**

----------------------------

**GOYAL-US**

భారత్ లో భాగస్వామ్యాలను, పెట్టుబడులను మరింత బలోపేతం చేసే అవకాశాలపై వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వ్యాపార దిగ్గజాలతో సమావేశమై చర్చించారు. గోయల్ న్యూయార్క్ లో G20 వాణిజ్య మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి అమెరికా వెళ్లారు. అక్కడ ప్రవాస భారతీయులను ఉద్దేశించి కూడా ప్రసంగించారు.

**NSD**

----------------------------

**SANCHAR SATHI-CYBER WARRIOR**

కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన 'సంచార్ సాథీ' పోర్టల్ మే 2023లో ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 30 కోట్లకు పైగా సందర్శనలను నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. టెలికమ్యూనికేషన్స్ శాఖ రూపొందించిన ఈ పోర్టల్ ద్వారా పౌరులు తమ పేరు మీద ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో తెలుసుకోవచ్చు. అలాగే పోగొట్టుకున్న, లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయడం, మొబైల్ హ్యాండ్‌సెట్ అసలైనదో కాదో తనిఖీ చేయడం, అనుమానాస్పద కాల్స్, లేదా మెసేజ్‌లపై సులభంగా ఫిర్యాదు చేసే సదుపాయం ఇందులో ఉంది.

**NSD**

----------------------------

**SHUKLA :: AARTI MP-I 06.10.2026**

**REV PREZ - HIMACHAL PRADESH VISIT**

President Droupadi Murmu will be on a three-day visit to Himachal Pradesh beginning today. The President will attend the first convocation ceremony of the All India Institute of Medical Sciences (AIIMS), Bilaspur, as the Chief Guest today. Following the convocation ceremony, the President is scheduled to travel to Manali. A report:

**V/C- RITESH**

***On the first day of her three-day visit to Himachal Pradesh, President Droupadi Murmu will attend the first convocation ceremony of AIIMS, Bilaspur, as the Chief Guest and confer degrees upon the graduating doctors. According to the proposed programme, the President will reach AIIMS at around 10:30 this morning. Governor of Himachal Pradesh Kavinder Gupta, Chief Minister Sukhvinder Singh Sukhu, and Union Minister for Health and Family Welfare Jagat Prakash Nadda will also attend the***

***convocation ceremony.***

***On the second day of her Himachal Pradesh visit, October 7, President Murmu will visit the famous Hidimba Temple in Manali and also the Atal Tunnel Rohtang.***

***Meanwhile, elaborate security arrangements have been made in Bilaspur and Kullu districts in view of the President's visit. Additional police personnel and security forces have been deployed at the AIIMS premises as well as along the routes to be taken by the President.The President is scheduled to return to Delhi on the morning of October 8. Ritesh Kapoor, Akashvani News, Shimla.***

**RITESH KAPOOR, SHIMLA, MAIL/0600**

**SHUKLA MP-II 06.10.2026**

**GOYAL-US**

Commerce Minister Piyush Goyal met US business leaders and discussed opportunities to further deepen partnerships and investments in India. Mr Goyal met Jonathan Gray, President & COO of Blackstone, George Walker, Chairman and CEO of Nueberger Berman, and Stephane de La Faverie, President & CEO of The Estee Lauder Companies in New York yesterday. Mr Goyal also held a productive meeting with George Walker, Chairman & CEO of Neuberger Berman, along with Anthony Tutrone, Global Head of Neuberger Markets; Andrew Komaroff, COO; and Zain Naqi, Managing Director. He said with resilient macroeconomic fundamentals and deepening capital markets, India offers unmatched scale and long-term value creation for global institutional investors. Mr Goyal also held a meeting with Stephane de La Faverie, President & CEO of The Estee Lauder Companies in New York. Mr Goyal was in the US to participate in the G20 Trade Ministers' Meeting. He also met US business leaders in Chicago and addressed the Indian diaspora.

**CB/PTI/024**

**SHUKLA::JAIRAJ MP-I**

**06.10.2026**

**SHUKLA MP-I 06.10.2026**

**RAJNATH - VIZAG**

Defence Minister Rajnath Singh will launch Fleet Support Ship-1 (FSS-1), and lay the keel of Fleet Support Ship-5 (FSS-5) at Hindustan Shipyard Limited, Vishakapatanam today. He will also inaugurate the upgraded Slipway-4 and 300-tonne Goliath Crane. Ministry of Defence said that the upgraded Slipway-4, with its extended length and enhanced load-bearing capability, supported by the 300-tonne Goliath Crane will enable the shipyard to build and launch vessels of up to 45 thousand Deadweight Tonnage, significantly expanding its capacity to undertake large and complex platforms. It said that FSS-1, the first of five Fleet Support Ships being built for the Indian Navy, will enter the waters of the Bay of Bengal just 18 months after steel cutting. These 43,500-tonne vessels will replenish warships at sea, extending the Navy's endurance and reach across the Indian Ocean Region. The keel laying of FSS-5 will mark the programme's steady march towards series production.

**CB/SHIVANG/AMAN/0406**

**SHUKLA MP-I 06.10.2026**

**VICE PREZ - SANSKRIT UNIVERSITY**

Vice-President C P Radhakrishnan will deliver the second convocation address of the Lal Bahadur Shastri National Sanskrit University, in New Delhi today. Talking to Akashvani News, Vice-Chancellor of the University, Professor Murlimanohar Pathak said that over one thousand 300 students are expected to participate in the convocation. He said the Vice-President will present Shankar Dayal Sharma Medal awards to three meritorious students, who have demonstrated the highest academic performance. He said that during the event, 240 students will be awarded PhD degrees, while 60 students from the three academic years 2024, 2025, and 2026 will receive gold medals.

**(Byte - Murlimanohar Pathak)**

**CB/DIPENDRA/0404**

**BYPOLLS**

Bye-elections for five Assembly constituencies in Tamil Nadu, Puducherry and West Bengal, and one Lok Sabha seat in Assam will be held today. The five Assembly seats going to polls are Madurantakam and Dharapuram in Tamil Nadu, Thattanchavady in Puducherry, and Rejinagar and Nandigram in West Bengal. The lone Lok Sabha seat going to polls is Nagaon in Assam. The counting of votes will be taken up on Friday.

**EC WEBSITE/0438**

**BISHAL EP-I 05-10-2026**

**EVE- IMD**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Kerala, Mahe, South Interior Karnataka and Tamil Nadu, Puducherry and Karaikal tomorrow. The weather Agency has also predicted thunderstorm accompanied with lightning and gusty winds over Jammu and Kashmir, Ladakh, Himachal Pradesh, Punjab, Chandigarh, Haryana, Delhi, Uttarakhand and Lakshadweep during next two to three days. Similar conditions are likely to prevail over Andhra Pradesh, Bihar, Jharkhand, Odisha, West Bengal and Sikkim.

According to IMD, Andaman and Nicobar Islands, Chhattisgarh, East Madhya Pradesh, Konkan, Goa, Madhya Maharashtra, Nagaland, Manipur, Mizoram and Tripura, Uttar Pradesh and Vidarbha may witness thunderstorm accompanied with Lightning for next two to three days.

Meanwhile, the Met Department has said that national Capital will witness a spell of very light rain or drizzle at a few places accompanied with thunderstorm and lightning during afternoon or evening tomorrow.

**<><>ARZOO/SUPARNA/2044HRS**

**BISHAL EP-I 05-10-2026**

**SCINDIA-KAUTILYA CONCLAVE**

Union Communications Minister Jyotiraditya Scindia has said that the next chapter of India's digital journey is not just about being a market for technology but is about becoming a creator of technology. The Minister said this while addressing the Kautilya Economic Conclave in New Delhi today. He noted that artificial intelligence has transformed the ways of working, transacting, and making decisions, transforming financial models, and the way modern economies interface with each other with a global

perspective. He added that India has a great opportunity to be able to shape the systems of tomorrow within this transformation. Mr Scindia highlighted that the telecom connectivity network today has become the digital highway and data has become the fuel of AI economy and together these factors are composing the new digital trinity of connectivity, compute and trust. **[S/B-JYOTIRADITYA SCINDIA]**

**PRIYA/1935HRS**

**JEETENDRA NP-II 05.10.2026**

**JAISHANKAR-GHANA**

External Affairs Minister Dr. S. Jaishankar is set to visit Ghana from October 6 to 7, 2026, at the invitation of his Ghanaian counterpart, Samuel Okudzeto Ablakwa, the Ministry of Foreign Affairs of Ghana said today. During the visit, India and Ghana will hold discussions aimed at strengthening bilateral relations in pharmaceutical development within the framework of President John Dramani Mahama's "Accra Reset" philosophy, deepening agricultural cooperation in mechanisation and value addition, supporting Ghana's industrialisation and job-creation agenda, and expanding scholarships and IT partnerships. In July, India and Ghana also discussed strengthening cooperation in the maritime and port sectors.

**IANS/2242HRS**